# నాగారం లో ఘనంగా సైన్స్ డే

**ముఖ్య అతిథిగా 18 వ ఎక్స్ కౌన్సిలర్ పంగా హరిబాబు...**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ నేడు నేషనల్ సైన్స్ డే సందర్భంగా బండ్లగూడ నాగారం లోని ఎం జె పి టి బి సి డబ్ల్యు ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపాలిటీ 18 వ వార్డ్ ఎక్స్ కౌన్సిలర్ పంగ హరిబాబు హాజరై సైన్స్ నానాటికి అభివృద్ధి చెందుతూ ఎన్నో దశలవారీగా ఎంతో మంది సైంటిస్టులు సైకిల్ నుండి విమానం వరకు నేడు ఉన్న కంప్యూటర్, మొబైల్ వరకు ఎన్నో ఘనంగా కనిపెడుతూ మనుషుల మనుగడకు ఈ సైంటిస్టులు ఎప్పటికప్పుడు తోడ్పడుతూ వస్తున్నారు దాని గల కారణం మనిషికి మనుగడకు





గల కారణం ఈ సైన్స్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అయినా షకీనా మేడం కూడా సైన్స్ గురించి ఎన్నో విషయాలు చెప్పి విద్యార్థుల యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచే విషయంలో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు ఇంకా చేయాలని మరికొన్ని విషయాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు , నాగారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కిష్టన్న గారి లింగం మరియు ఆంజనేయులు వమన్, బాలయ్య పాల్గొన్నారు.

# స్ఫూర్తి జూనియర్ కాలేజీలో ఫేవరేల్ డే సెలబ్రేషన్స్

**లక్ష్యసాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి**
**ప్రముఖ వ్యాపారవేత్త సృజన్ సింహ**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త సృజన్ సింహ మెరుగు అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జీవితంలో రెండు రకాల లక్ష్యాలు ఉంటాయని దీర్ఘకాలిక, స్వల్పకాలికం అని అన్నారు. విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం ఇప్పటినుండే ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందు







కు సాగాలని తెలిపారు. ప్రతి విద్యార్థులో నైపుణ్యం ఉంటుందని దానిని వెలికి తీసే గురుతర బాధ్యత గురువులదని అన్నారు. ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థి దశలో చాలా కీలకమైనదని ఈ రెండు సంవత్సరాలు సరైన మార్గంలో ప్రయాణించి విద్యను అభ్యసించగలిగితే ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి రుద్రాక్షలతో తయారుచేసిన శివలింగానికి ఏకకాలం వెయ్యి మందితో పారాయణం

**సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ పద్ధతి టీ మాణిక్యం :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సంగారెడ్డి మండలం పసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో కోటి రుద్రాక్షలతో తయారు చేసినటువంటి లింగార్చనకు, భక్తిశ్రద్ధలతో చాలామంది మూడు రోజుల నుంచి విపరీతమైన పబ్లిక్ వచ్చి కోటి రుద్రాక్షల శివ లింగాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఇంత భారీ ఎత్తున తయారు చేస్తారని అనుకోలేదని చాలామంది వినికిడి. నేపాల్ ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చినటువంటి రుద్రాక్షలను శివలింగాన్ని తయారుచేసి శివరాత్రి రోజు శివనామ స్మరణతో మార్మోగ్లో ఉన్నటువంటి శివ క్షేత్రంలో. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో, డాక్టర్ శ్రీ



మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సంగారెడ్డి మండలంలోని పసల్వాదిలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఏకకాలంలో 1000 మంది మహిళలతో లలిత సహస్ర పారాయణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో వారైనా కార్యక్రమం చేశారు. అనంతరం విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. మహిళలందరూ పారాయణంతో ఓం నమశ్శివాయ అని ప్రార్థనలు చేస్తూ శివుని పూజిస్తూ ఏకకాలంలో వెయ్యి మంది చేయడం అనేది చాలా అదురుగా జరుగుతుందని ఆయన తెలిపారు. శివుడికి ఉన్నటువంటి ప్రత్యేక ఆకర్షణ అలాంటి భక్తులు వస్తారని ఆయన తెలిపారు.

# ప్రతి ఆలోచన ఒక పరిశోధనకు మార్గమవుతుంది

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో సివి రామన్ కు నోబుల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ సివి రామన్ చెప్పినట్లుగా ప్రతి ఆలోచన ఒక్క గొప్ప పరిశోధనకు కారణమవుతుందని, ఆ ఆలోచనను లోతుగా తరచి చూడాలన్న తపననే పరిశోధనకు దారితీస్తుందని, కావున విద్యార్థులు ప్రతి విషయాన్ని ఆలోచనతో జాగ్రత్తగా పరిశీలించి దానిపై దృష్టి పెడితే అది నూతన ఆవిష్కరణలకు కారణము కావచ్చునని తెలిపినారు. అత్యంత పేదరికంలో పుట్టి కనీసము పరిశోధనకు కూడా డబ్బులు లేనప్పుడు జీడి బిర్లా సహాయముతో ప్రయోగశాలను నెలకొల్పి అందులో కాంతి విక్షేపణం పై సివి రామన్ జరిపిన పరిశోధనకు గాను 1930 ఫిబ్రవరి 28న నోబెల్ బహుమతి రావడం జరిగిందని తెలిపినారు. సైన్స్ తో పాటు సివి రామన్ కు దేశభక్తి కూడా అధికమని, నోబుల్ బహుమతి స్వీకరిస్తున్నప్పుడు తన తలపాగాను తీసివేయమన్నప్పుడు అతడు దానికి అంగీకరించలేదని, తలబా తలపాగా తోటే నోబుల్ బహుమతి తీసుకున్న






గొప్ప భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ అని తెలిపినారు. భారత ప్రభుత్వం దేశములో అత్యున్నతమైన భారతరత్న బిరుదుతో సివి రామన్ ను సత్కరించిందని తెలిపినారు. ఈజిప్ట్ రాజులు తమ చిహ్నాలుగా పిరమిడ్లను నిర్మించుకున్నట్లు, సివి రామన్ తన స్మృతి చిన్నహంగా రామన్ పరిశోధనాలయాన్ని నిర్మించుకోవడం జరిగిందని తెలిపినారు. సైన్స్ అనేది ప్రతి వ్యక్తిలో ఆలోచనలు పెంపొందించే ఒక విస్తృతమైన విభాగమని ప్రతి ఒక్కరు ఆలోచనతో ముందుకు వెళితే నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకు అది దారి తీసే అవకాశం ఉందని విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి విషయాన్ని లోతుగా ఆలోచిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జి జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ సుమతీ దేవి, జంతు శాస్త్ర విభాగ అధిపతి రమేష్ బాబు,వృక్షశాస్త్ర అధిపతి డాక్టర్ విజయ, వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు, కెప్టెన్ విజయ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, డాక్టర్ అనురాధ, చరిత్ర శాఖ అధిపతి డాక్టర్ వాణి, అధ్యాపకులు డాక్టర్ అనిత, నాగరాణి, డాక్టర్ సోఫియా రాణి, భౌతిక శాస్త్రం అధిపతి ఇనోక్ ఆర్థర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఎంపీ వినతి



**వాస్తవ తెలంగాణ న్యూస్** :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో డంప్ యార్డ్ నిర్మాణ పనులు నిలిపి వేయాలంటూ జేఏసీ నాయకులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల జేఏసీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




**గుమ్మడిదల,నల్లవల్లి లో కొనసాగుతున్న నిరసనలు దిక్షలు**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల నవ చైతన్య యువజన సంఘం (మాల సంఘం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. నల్ల నల్లవల్లి మేడలమ్మ తల్లి, సుక్క గట్టు వీరభద్ర స్వామి దయతో ప్రభుత్వం కనువిప్పు కలిగేలా చేయాలని రిలే నిరాహార దీక్షలో జేఏసీ నాయకులు వేడుకున్నారు.నల్లవల్లి గ్రామంలో నిరసన దీక్షలు కొనసాగాయి ప్యారా నగర్ లో డంపు యార్డ్ మాకు వద్దు పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో గుమ్మడల మండల జేఏసీ నాయకులు గ్రామస్థులు రైతులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా అంబేద్కర్ భవనంలో శంకర్పల్లి పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు.....





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి పట్టణ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రస్తుతం శిథిల వ్యవస్థ లో ఉన్నందున తాత్కాలికంగా అంబేద్కర్ భవనంలో కొనసాగుతాయని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ తెలిపారు. నూతన పోలీస్ స్టేషన్ భవనము నిర్మించే వరకు ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు శంకర్పల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ పక్కన ఆస్పత్రి ఆవరణలో నిర్మించిన అంబేద్కర్ భవనంలో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు ఈరోజు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ ఏసిపి వెంకటరమణ గౌడ్, సిఐ శ్రీనివాస్ గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సమరం రెడ్డి, సిఐ వీరబాబు, ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా సైన్స్ మ్యూజియంలో సివి రామన్ జయంతి వేడుకలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం** :సంగారెడ్డి లోని సైన్స్ కేంద్రంలో సివి రామన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి డివో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి సిఇబి జిల్లా కార్యదర్శి లింభాజీ, సమగ్ర శిక్ష ఏ ఎం ఓ అనురాధ జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైన్స్ కేంద్రంలో డివో మాట్లాడుతూ విద్యార్థులు చిన్న ఉన్నప్పటి నుంచి పై చదువులు వచ్చేవరకు శాస్త్రవేత్తలుగా మారాలని ఆయన తెలిపారు. ప్రతి సైన్స్ ఫెయిర్ విభాగంలో పాల్గొని సైన్స్ లో అత్యధిక మార్కులతో పాటు అదిరిపోయేటటువంటి సైన్స్ విభాగంలో మార్పులు తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు చదువుకొని వారి వద్ద ఉన్నటువంటి పట్టుదల కృషితో ఉండాలని ఆయన తెలిపారు. పట్టుదల కృషి ఉంటేనే ఆయన మంచిగా చదువుకొని పై చదువులకు వెళ్లి సివి రామన్ లాగా, ప్రతి ఒక్క విద్యార్థి పై చదువులు చదివి శాస్త్రవేత్తలుగా మారాలని నా దేయమని ఆయన తెలిపారు.

## విద్యార్థి జీవితంలో సైన్సు ఒక విభాగం కావాలి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం** :సైన్స్ అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ఒక విభాగం కావాలని డిసిఐబి కార్యదర్శి లింభాజీ అన్నారు. సంగారెడ్డి జిల్లా పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మధ్యమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు చాలా బాగున్నాయి అని తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులు ఒకరు ఒకరకంగా ఒకరు ఒక రకమైన తెలివితో వారికున్నటువంటి చిన్న ఆలోచనతో సైన్స్ విభాగంలో సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో వారు నిర్వహించినటువంటి ప్రత్యేక బ్యాలన్సులను ఏర్పాటు చేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు తమ జీవితంలో ఏదో ఒక రోజు పనికొచ్చే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించినటువంటి లింభాజీ, విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి దశ నుండి నేర్చుకోవాల్సిన సైన్సు రాను రాను వారు పై చదువులకు వచ్చేవరకు సైన్స్ విభాగంలో ఒక శాస్త్రవేత్తగా అవుతారని ఆయన తెలిపారు. చదువుకోవడం అంటే స్కూల్ పోవడం రావడం పాఠశాలలో ఉండడం కాదు మనం చేస్తున్నటువంటి పనిలో ప్రత్యేకత ఉండాలని ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్

**శుభాకాంక్షలు తెలిపి, టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా నియమితులై, ఈరోజు గాంధీ భవన్ లో బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి గాంధీభవన్ లో నిర్వహించిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పలు ముఖ్య అంశాల పై జరిపిన చర్చలో పాల్గొన్నారు.

